అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి అపచారం చేస్తున్న యుగోస్లావియా పార్టీ పోకడలు

సోషలిస్టు శిబిరాన్ని-సామ్రాజ్యవాదకూటమిని ఒకే గాటకట్టి మార్క్సిస్టు సూత్రాలకు తిలోదకాలిస్తున్న విధానం

శాంతి, స్వాతంత్ర్యాలకోసం నిలబడిన సోషలిస్టు శిబిరాన్ని-యుద్ధం, దురాక్రమణలను సాగించే సామ్రాజ్యవాదుల కూటమిని ఒకేగాటగట్టి యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి తీవ్ర అపచారం చేసింది. మార్క్సిస్టు లెనినిస్టు సూత్రాలకు పూర్తిగా విరుద్ధమైన ఈ పోకడలను బట్టబయలుచేస్తూ శ్రీ భూపేశ్ గుప్త వ్రాసిన విమర్శనా వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము.

యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ ముసాయిదా కార్యక్రమంపై 12 దేశాల కమ్యూనిస్టు పార్టీలు, కర్క్సన్ల పార్టీలు మాస్కోలో సమావేశమై చేసిన ప్రకటనతో భారత కమ్యూనిస్టు పార్టీ పూర్తిగా ఏకీభవిస్తున్నది. గత సంవత్సరం నవంబరులో జరిగిన 64 కమ్యూనిస్టు పార్టీల సమావేశంలో భారత పార్టీకూడా పాల్గొంది. ఆ సమావేశానంతరం చేసిన శాంతి ప్రణాళికలోకూడా సంతకం చేసింది. ఈ సంవత్సరం ఏప్రిల్‌లో జరిగిన భారత కమ్యూనిస్టుపార్టీ ప్రత్యేక మహాసభలో చారిత్రాత్మకమైన ఈ రెండు ప్రకటనలను ఆమోదించింది.

12 పార్టీలు చేసిన ప్రకటన మార్క్సిజం - లెనినిజం మూలసూత్రాలను పుష్టిపరుచుతుంటే, పునరుద్ఘాటించింది. అంతర్జాతీయ కార్మికోద్యమ చరిత్రలో ఈ ప్రకటన ఒక మైలురాయి వంటిది. అందుచేత ప్రతి కేంద్ర కమ్యూనిస్టుపార్టీ ఈ ప్రకటనను అనుసరించి దానిని అనుసరించడం విధ్యుక్తధర్మం.

యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ ముసాయిదా కార్యక్రమం ప్రధాన లక్షణంగా కల్గివుంది. అంతేకాదు: రివిజనిజమును ఒక విధానంగా చేసుకుపెట్టింది. యావత్తు అంతర్జాతీయ కార్మికోద్యమ అవగాహనను కాలుష్యం చేసే విధంగా ఉంది. వాస్తవిక జీవితం మార్క్సిస్టు-లెనినిస్టు సూత్రాల సత్యాన్ని ధృవపరచుకుంటే ఇదిఅందుకు విరుద్ధంగా ఉంది. ఈముసాయిదా కార్యక్రమంలోకొన్ని కొన్ని సవ్యమైన అభిప్రాయాలు లేకపోలేదు. కాని మొత్తం పై చేసిన లెనినిస్టు-మార్క్సిస్టు వ్యతిరేక సూత్రీకరణలలో, వివరణలలో ఈ సత్యమైన అభిప్రాయాలుకూడా మసకబడి పోతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ ముసాయిదా రివిజనిజమ్‌పై ఒకసమగ్ర మైనదస్తావేజు. ఇది మాకు ఆందోళన కల్గించే విధంగా ఉంది.

ఒకసారి ఓటమి తిన్నదే....

ఇంతవరకు సోవియట్ కెమ్యూనిస్టు పార్టీ చెబుతూవచ్చిందో, కన్నైతే మార్క్సిజం ఓడించిందో ఈవాదు రివిజనిజమ్ కూడా దానినే చెబుతూంది. అందుచేత ఈ రివిజనిజమ్‌కు జరుగవలసిన మర్యాద అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ఎప్పుడూ జరుగుతూ వచ్చిన మర్యాదే. అదే "తిరస్కృతి". మార్క్స్, ఏంగిల్స్, లెనిన్‌లు ఒకప్పుడు బెర్న్‌స్టైయిన్, కాట్‌స్కీ, హీల్ఫర్‌డింగ్‌లకు వ్యతిరేకంగా పోరాడారు. రివిజనిజాన్ని ఓడించారు. శాస్త్రీయ సోషలిజాన్ని, మార్క్సిజం - లెనినిజాన్ని దివ్యీకరణం చేశారు. ఈ సిద్ధాంత రాజకీయ విజయం లేనిచో అక్టోబరు సోషలిస్టు విప్లవంకాని, అంగలు చేసుకుంటూ ముందుకు పోయిన అంతర్జాతీయ కార్మికోద్యమం గాని సంభవించని మనం ఎన్నడూ ఊహించలేము. ఈవాదు ప్రపంచంలో మూడవభాగంలో సోషలిజం ఈ విధంగా ప్రభవించుతుందని కూడా ఊహించలేము. గతంలో వలెనే ఈవాదు కూడా సవీన శాలపు రివిజనిజాన్ని - యుగోస్లావియా ముసాయిదా కార్యక్రమంలో పైకి పడివిధంగా తిరస్కరించడంద్వారా మార్క్సిస్టు - లెనినిస్టు సూత్రాల స్వచ్ఛతను సోషలిజం, కమ్యూనిజముల అప్రతిహత పురోగమనాన్ని అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం కాంక్షించే కంటే తేలికగ్గానుంటుంది.

నేడు ఇంకా విముక్తిపోరాటాలు జరుపుతున్న కార్మికులగాని, సోషలిస్టునిర్మాణం చేయగోరుతున్న కార్మికులుగాని తమ కృషిలో విజయం పొందాలంటే రివిజనిజాన్ని తరిమికొట్టాలనీ, దానికి తిరుగులేని ఓటమిని చేకూర్చాలనీ సర్వత్రా గుర్తిస్తున్నారు.

కార్మిక వర్గం విజయం పొందాలంటే రివిజనిజాన్ని సిద్ధాంతికంగా కాదు, నిర్మాణ రీత్యాగూడా ఓడించటం అత్యవసరం.

రోజురోజుకు ప్రపంచవ్యాపితంగా విజృంభించుతున్న వర్గ పోరాటాన్నుండి, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ విస్తృత, విజృంభణలనుండి తప్పించుకోడానికి ఈవాదు గుర్తు పెట్టబడిదారీ విధానం, సామ్రాజ్యవాదం పతనశాలపు రివిజనిజమ్ మీదనే ఆధారపడుతూ ఉన్నాయి. అందుచేతనే ఈవాదు మరింతగా రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఏర్పడింది.

గుర్తుపెట్టబడిదారీ విధానమూ, సామ్రాజ్యవాదమూ రివిజనిజంపూర్వ ఎందుకు ఆధారపడుతున్నాయి? సోషలిస్టు శిబిరాన్ని నిలువరించడం చేయడానికి, అన్యోన్య, గందరగోళం కల్గించడానికి అవిధంగా విప్లవ కార్మికోద్యమాన్ని భగ్నం చేయడానికి చూస్తున్నాయి. కార్మికవర్గాన్ని భ్రమింపచేసి ఆ విధంగా విప్లవవర్గ పోరాటాన్నుండి తప్పించడానికి, మార్క్సిస్టు - లెనినిస్టు పంథా నుండి పైకి లేపడానికి చూస్తున్నాయి; సిద్ధాంతరీత్యా, నిర్మాణరీత్యా కార్మికవర్గాన్ని నిరాయుధం చేయడానికి, దానిచేతుల్లో ఉన్న పదునైన తీవ్రవర్గపోరాట అయుధాన్ని ఊడదీసుకోవడానికే ఈ విధంగా చేస్తున్నాయి. విప్లవయుత కార్మికోద్యమాన్ని వర్గ రాజీ విధానానికి, సంస్కరణవాదానికి, బూర్జువా పథ పరిధిలోనే ఉండడానికి చూస్తున్నాయి.

నిజస్వరూపం

యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ తన ముసాయిదా కార్యక్రమం నిజస్వరూపం పైట పెట్టడానికి అందులో పేర్కొన్న అన్ని సిద్ధాంతీకరణలను, పెల్లడించిన అన్ని దృష్టిధాలను ఇక్కడ ఏకరువుపెట్ట నవసరంలేదు.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "కమ్యూనిస్టు" వ్యాసంలోను, ఇంకా అనేక విమర్శలలోను సవిస్తరంగా బట్టబయలు చేయబడింది. మార్క్సిజం-లెనినిజం దృష్టిలో చేసిన ఈ విమర్శలన్నింటిని మనం వ్రాస్తాము. అయినప్పటికీ యుగోస్లావియా ముసాయిదా కార్యక్రమంపై మన అభిప్రాయం వెల్లడించడం అవసరం.

యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ తన ముసాయిదా కార్యక్రమంలో గుర్తు పెట్టబడిదారీ విధానానికి, రాజ్యాంగయంత్రానికి మధ్యగల సంబంధాన్ని నిర్వచించడంలో రివిజనిస్టు పోకడను పోయిందని స్పష్టంగా వెలువడింది. ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానం (స్టేట్ కాపిటలిజం) క్రమపరిణామంలో సోషలిజం క్రింది రూపాంతరమవుతుందని చెప్పి యుగోస్లావియా పార్టీ ఇదివరకే అపఖ్యాతిపాలైన "క్రమపరిణామ సిద్ధాంతం" (గ్రాడ్యుయలిజం) ప్రతిపాదించింది. కార్మికవర్గ విప్లవ చరిత్రాత్మక అవశ్యకతను కప్పిదాటు చేసింది. నిరాకరించికూడా. అస్థిత్వంలోలేని ఒక సిద్ధాంతాన్ని - బూర్జువా రాజ్యాంగ యంత్ర "స్వతంత్ర ప్రతిష్ఠను" కనిపెట్టింది. సంఘర్షణ, వైరుధ్యం కలవర్గాలకు రాజ్యాంగయంత్రం అతీతంగా నిర్వచించింది. ఆ విధంగా రాజ్యాంగ యంత్రం యొక్క వర్గస్వభావాన్ని విస్మరించింది. లేదా త్రోసిపుచ్చింది.

కార్మికవర్గం రాజ్యాంగాధికారాన్ని హస్తగతం చేసుకోవాల్సిన అవసరాన్ని తదనుకొని ప్రభుత్వ యంత్రాంగంలో (బూర్జువా రాజ్యాంగంలో) నాయకత్వ పాత్రకోసం పోరాటం చాలునని ఘోరణిని యుగోస్లావియా పార్టీ అనుసరించింది. "విప్లవంలో ఇది ప్రాథమికదశ" అని వారు చెప్పుకుంటున్నారు.

కార్మిక వర్గం రాజ్యాంగాధికారాన్ని చేతిలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని చెప్పడమంటే అది ఎటువంటి అవశేషవాదంతో కూడిన సంస్కరణ తత్వమో వేరుగా చెప్పనవసరంలేదు.

బూర్జువారాజ్యాంగ యంత్రంలో కార్మికులు, శ్రమజీవులు పాల్గొనడం నిస్సయాత్మక ప్రాధాన్యత కల్గిన విషయంకాదు. అవిధంగా పాల్గొనడంలో దాని ప్రాధాన్యత దానికి ఉండవచ్చు. కాని ప్రజానీకం చేసే విప్లవ పోరాటాలే నిర్ణయాత్మకమైన ప్రాధాన్యత కల్గివుంటాయి.

రాజీ విధానం

అవిధంగా కార్మికవర్గ నిరంతృత్వం గురించి, రాజ్యాంగయంత్రం ఆంతరించడం గురించి, కమ్యూనిస్టు పార్టీ పాత్రగురించి యుగోస్లావియా పార్టీ మార్క్సిస్టు - లెనినిస్టు సూత్రాలను త్రోసిపుచ్చింది. రాజ్యాంగ యంత్రాన్ని (బూర్జువా రాజ్యాంగ యంత్రాన్ని, పరివర్తన చేయాలనీ, సమాజానికి రాజ్యాంగ యంత్రం సేవ చేసేటట్టు చేయాలనీ, యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ ప్రతిపాదించుతోంది.

పెట్టుబడిదారీ విధానాన్నుండి సోషలిజానికి పరివర్తన చెందేసమయంలో ఏదో ఒక రూపంలో కార్మికవర్గనియంతృత్వం నిస్పనిసరి అనే విషయాన్ని యుగోస్లావియా పార్టీ నిరాకరించివేస్తోంది.

సోషలిస్టు రాజ్యాంగ యంత్రానికి పోటీపెడుతోంది. ఈ పరివర్తన దశలోనే రాజ్యాంగయంత్రం అంతరించిపోతుందని వాదిస్తోంది.

సోషలిస్టు రాజ్యాంగ యంత్రం విధులు కొన్ని మారడం, కొన్ని అవసరం లేకపోవడం నిస్సందేహమే అయినప్పటికీ పూర్తిగా కమ్యూనిజంలోకి పరివర్తన చెందే వరకు సోషలిస్టు రాజ్యాంగ యంత్రం విధిగా అమలులో ఉంటుంది. ఆ తర్వాతకే అది పూర్తిగా అంతరించిపోతుంది. పరివర్తనదశల్లో రాజ్యాంగ యంత్రం నిర్మాణాత్మక పాత్రను ఏ వాదనతోనైనాసరే నిరాకరించడమంటే సోషలిస్టు విజయ సాధనకొరకు జరిపే పోరాటంలో రాజీపడటంతప్ప వేరుగాదు.

నిరాకరణ

అంతర్జాతీయ కార్మికవర్గ చరిత్రాత్మక అనుభవాలను యుగోస్లావియా పార్టీ పిక్కరిస్తూమార్క్సిస్టు-లెనినిస్టు పార్టీ పాత్రను పూర్తిగా త్రోసిపుచ్చుతోంది. ఏ కమ్యూనిస్టుపార్టీ పాత్ర లేనిచో కార్మికవర్గ విప్లవ పోరాటం విజయం కావో, సోషలిస్టు పరివర్తన సాధించడం దుర్భరమో అటువంటి పాత్రనే యుగోస్లావియా పార్టీ "కమ్యూనిస్టుపార్టీ, కర్క్సన్ల పార్టీల గుత్తాధికారం" అని పేరు పెట్టింది. అంతేకాదు ఇంకొక అడుగుముందుకూడా ముందుకువేసి అసలు కొన్ని దేశాల్లో సోషలిజం పరివర్తనకు ఒక రాజకీయ పార్టీ అవసరం లేకుండానే కార్మికవర్గం రాజకీయాధికారాన్ని చేజిక్కించుకోగలదని అంటోంది. విచిత్రమేమంటే ఆ మిరికాలో క్రేయుయూనియన్లు వ్యవస్థానే సోషలిజం వస్తుందని వీరు చెబుతున్నారు.

ఇంతకంటే మార్క్సిజం - లెనినిజానికి విరుద్ధమైన విషయం వేరే ఏముంటుంది? విప్లవ కార్మికోద్యమ నిర్మూలనకు ఇంతకంటే వేరే మంచి మార్గం ఏముంటుంది? యుగోస్లావియాపార్టీ ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టుపార్టీలు పొందిన బ్రహ్మాండమైన అభివృద్ధిని, వాటి నిర్మాణాత్మక స్వభావాన్ని ఎంతమాత్రం గుర్తించకపోగా, వీటిలో పాలసూత్రం గోరంతలు కొండంతలు చేయడానికి సమకట్టింది.

పాషిక పైఖరి

కార్మికవర్గ అంతర్జాతీయత గురించి యుగోస్లావియాపార్టీ పాక్షిక పైఖరిని ప్రదర్శించింది. ఈ పైఖరిని బూర్జువా వర్గ జాతీయతను పోలివుందని చెప్పవచ్చు. సోషలిస్టు దేశాలమధ్య సమానత్వం ఉండాలనీ, ఒకరి ఆంతరంగిక వ్యవహారాల్లో మరొకరు జోక్యం కల్గించుకోకూడదని చెప్పడం సరియైనదే. కాని సోషలిస్టుదేశాల మధ్య పరస్పర సహాయం, సౌహార్ద సహకారాల సంగతిలో మాత్రం యుగోస్లావియా పూర్తిగా అలక్ష్యం ప్రదర్శించింది.

అట్టి కార్మికవర్గ అంతర్జాతీయత, సౌహార్ద సంబంధాలకు మూలాధారమైన సోషలిస్టు శిబిరానికి బలమిచ్చి ఉండడానికే యుగోస్లావియా నిర్ణయించుకొన్నదంటే అది ఉచితమైన పద్ధతిగా ఎంచుతుందంటే ఆశ్చర్యపడవలసిన అవసరం ఏమీలేదు. కాని వాస్తవ విషయం ఏమంటే సోషలిస్టు శిబిరం అనేది ఒకటి ఉండబట్టే యుగోస్లావియా అస్థిత్వం దాని అభివృద్ధి సాధ్యమవుతూంది!

సోషలిజం సాధించిన మహోన్నత యులలో అగ్రేసరమైన విజయాలతో సోషలిస్టు శిబిరాన్ని నిర్మించడమే గొప్ప అభ్యుదయ మానవుని ఆశలకు, లక్ష్యాలకు ప్రపంచ చరిత్రలోనే అది ఎన్నడూలేని ఆశాజ్యోతిగా నిలిచింది. సోషలిజం సాధించిన విజయాలకు ఈ సోషలిస్టు వ్యవస్థే శ్రీరామరక్ష. ప్రపంచశాంతి రక్షణకు, దేశాల స్వతంత్ర ప్రతిపత్తి రక్షణకు ఇదే ఒక గ్యారంటీ. అన్నిదేశాలు మళ్ళీ ఒకటిగా జాతీయ విముక్తిపోరాటాలకు సోషలిస్టుశిబిరం ఒక్కటే తత్తాసుబట్టే బలీయమైన శక్తి.

సోషలిస్టు దేశాలమధ్య వ్యవస్థిత కమ్యూనిస్టుపార్టీల, కర్క్సన్ల పార్టీల మధ్య వ్యవస్థిత మార్క్సిస్టు - లెనినిస్టు సూత్రాల ప్రాతిపదికపైన, కార్మికవర్గ అంతర్జాతీయతపైన నిర్మించ వీలవుతుంది. దృఢతరంచేయ వీలవుతుంది.

సోషలిస్టు శిబిరానికి సోవియట్ యూనియన్ నాయకత్వం వహిస్తుందని అంటే అందుకు యుగోస్లావియా పార్టీ కొన్ని తప్పు తప్పుగా చూపుతోంది. సోవియట్ "పెత్తనం" (హెగిమోనిజమ్) చేస్తున్నదని యుగోస్లావియా ఆరోపిస్తోంది. ఈవేళ సోవియట్ సోషలిస్టు శిబిరానికి నాయకత్వం వహించుతోందంటే అందుకు కారణం అది సాధించిన అప్రతిహత, చరిత్రాత్మక విజయాలవలన, అది చేసిన అనుపమ త్యాగాలవలన, సోషలిజానికి చేసిన సేవలవల్ల వే సాధ్యమైంది. సోవియట్ వహించుతున్న నాయకత్వం బలవంతపు ప్రాబల్యాన్నదంకాదు. చరిత్ర గతిలోనే సోవియట్ పార్టీ పాత్ర పాలించింది. సోషలిస్టు దేశాల మధ్య సర్వ సమానత్వం - సోషలిస్టు శిబిరానికి ఆ దేశాలలో ఒక దేశ నాయకత్వం పరస్పర విరుద్ధమైనట్టివి గావు.

సోషలిస్టు దేశాలలో సోవియట్ నాయకత్వ పాత్రను కాదనడం సోవియట్ వ్యతిరేకులలో మొనగా శైవనవారికి, సోవియట్‌పై తమ దాడి సంతమా కేంద్రీకరించుతున్న వారికి అవగా అమెరికా, బ్రిటన్‌లకు నంతోషం కల్గిస్తుంది.

యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ ముసాయిదా కార్యక్రమం సోవియట్ యూనియన్‌ను, ఇతర దేశాల కమ్యూనిస్టుపార్టీలను దుయ్యబట్టుతున్నదే తప్ప, తమతప్పుల గురించి మాత్రం ఏమీ చెప్పుకోలేదు. యుగోస్లావియాపార్టీ తీవ్రమైన తప్పులు ఏమీ చేయనట్టు ఈ ముసాయిదా ధోరణి ఉన్నది.

అవాస్తవికం

వర్తమాన ప్రపంచ పరిస్థితుల పరిశీలనలో యుగోస్లావియాపార్టీ అతి ముఖ్యమైన అంతర్జాతీయ సంఘటనలను కదలికలేకుండా, ప్రపంచం నేడు రెండు విభిన్న విధానాలమధ్య, సోషలిస్టు పెట్టుబడిదారీ విధానాల మధ్య చీలి ఉన్న విషయాన్ని పూర్తిగా నిర్లక్ష్యంచేస్తుంది. యుద్ధాన్ని, దురాక్రమణను కోరే సామ్రాజ్యవాదుల శిబిరాన్ని, శాంతినికాంక్షించే సోవియట్ సోషలిస్టుదేశాలగల శిబిరాన్ని ఒకే గాటకట్టి రెండూ రెండు కూటములంటూ యుగోస్లావియా పేర్కొంది. అసలు యుద్ధప్రమాదానికి కారణం ప్రపంచం ఈ రెండు శిబిరాలుగా చీలివుండడమే సన్నంతవరకు తన వాదన సాగించింది.

12 దేశాల కమ్యూనిస్టు పార్టీలు ప్రకటించిన శాంతి ప్రణాళికలో యుగోస్లావియా కూడా సంతకం చేసింది. కాని ఈవాదు యుగోస్లావియా ప్రపంచంలోని రెండు శిబిరాల గురించి చేసిన పై నిర్వచన ఈ ప్రణాళికకు పూర్తిగా విరుద్ధం. ఈవాదు ప్రపంచానికి దాపురించిన యుద్ధ ప్రమాదం అమెరికాకలవన, అది అనుసరించే 'బలం జూపి' వ్యవహరించే విధానంకలవన సంభవించుతూంది. యుగోస్లావియా మార్క్సిస్టు - లెనినిస్టు సూత్రాలకు పూర్తిగా వ్యతిరేకమైన, పూర్తిగా అవాస్తవికమైన ధోరణే అవలంబించింది. సోవియట్ మాటమీద ప్రపంచాన్ని తన ప్రాబల్యం క్రింద ఉంచుకొంటున్నట్లు చిత్రించుతోంది.

చర్యపై, కారణం, విషయాలను విభజనకు ఈ ప్రాముఖ్య ధోరణులే కారణమంటున్నవి ఈ విభజనలకు నిజమైన కారణం సామ్రాజ్యవాదులు, ముఖ్యంగా అమెరికాయేనని తేలిచెప్పవలసరంలేదు.

సోషలిస్టు శిబిరాన్ని "పైనిక రాజకీయ కూటమి" గా యుగోస్లావియా పార్టీ అపహస్యంగా పిలవడమేగాక నాటో ఒడంబడికలోగాని లేదా అటువంటి పైనిక ఒడంబడికలోగాని సభ్యులుగాలేని పార్టీలు అసేం ఉన్న విషయాన్ని గుర్తించడం లేదు.

అంతేకాదు; వార్సా ఒడంబడిక కేవలం ఆత్మరక్షణ స్వభావం కలిగి ఉన్న విషయం కూడా గుర్తించడం లేదు. యూరప్‌లోనే సోషలిస్టు దేశాలు అట్లాంటిక్ కూటమి యొక్క ప్రమాదాన్నుండి రక్షించుకోనేందుకే వార్సా ఒడంబడిక చేసుకున్న విషయాన్ని యుగోస్లావియా గ్రహించడంలేదు.

యూరప్ సమిష్టిరక్షణకువార్సా అట్లాంటిక్ ఒడంబడికలు రద్దుకు సోవియట్ చేసిన ప్రతిపాదనలను గురించి కూడా యుగోస్లావియా ఏమాత్రం నోరు మెదపడంలేదు.

సోవియట్, తదితర సోషలిస్టు దేశాలు కమతంతామాగా సాయుధ సైన్యాలను తగ్గించుకున్న ప్రవృత్తి ఎత్తనే ఎత్తలేదు. పోతే ఈ ముసాయిదా ప్రణాళిక కవయితలకు ఈవాదు యుద్ధ ప్రేరకులలోనో, ప్రపంచశాంతిని, దేశాల స్వాతంత్ర్యాన్ని రక్షించుకుతున్న వారిలో పట్టును అనియాలో అమెరికా, బ్రిటన్‌లు జరిపిన దురాక్రమణలను అయినా ఖండించా తెలిసి ఉండాలి.

సన్నంగా చెప్పాలంటే యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ ముసాయిదా కార్యక్రమం సామ్రాజ్యవాదుల దురాక్రమణ పథకాలను సమర్థించేవిధంగాను, శాంతి 'దుష్టవాంఛలకు తోడ్పడేవిగాను ఉన్నది.

మేము చేసే ఈ విమర్శ సరియైన దృష్టితో యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ తీసుకుంటుందని భావిస్తున్నాము.

యుగోస్లావియా కామ్రేడ్స్‌పట్ల పూర్తి సౌహార్దభావంతోనే మేము వారి రివిజనిస్టుపోకడలను, మార్క్సిస్టు-లెనినిస్టు వ్యతిరేక పైఖరిని విడనాడవలసిందిగా కోరుతున్నాము. అట్టి అన్నిపరీక్షలకు తట్టుకొని విజయోపేతంగా నిలబడిన మార్క్సిస్టు - లెనినిస్టు సూత్రాలను తిరిగి స్వీకరించాలని ఆశిస్తున్నాము. యావత్తు ప్రపంచ కార్మికోద్యమ క్షేమం కోసమేగాక, యుగోస్లావియా కార్మికవర్గ క్షేమంకూడా దృష్టిలో ఉంచుకొనే ఈకర్తవ్యం నిర్వహించాలని కోరుకుంటున్నాము.

విశాలాంధ్ర

రధానిక:

నాకథ-ఒక వ్యథ

శ్రీ కస్తూరి చితేంద్రనాథ్

అది నిశీథి...ఆ నిశిజాంధకారంలో మిణుకు మిణుకుమనే తారల కాంతితప్ప వేరే వెలుగు ఏదీ ప్రకృతి ప్రసాదించుటలేదు. అయితే ఆ వెలుగులో పయనిస్తూం దీ ప్రకృతి, అతీతమైన భావాల బడబానలతో ఆకమయం, రహస్యాన్ని తీసుకొని గర్భంలో దాచుకలమని కొందరు భ్రమించే కాలమది.

ఆ సమయంలో పయనిస్తున్నాడొక బాటసారి వ్యథిత, బాధిత హృదయంతో. అతను ఏదో ఆశతో దిస్తున్నట్టుంది. ఆ ఆశే చపలకు అంతంలేదు. అతని గమనానికి లక్ష్యంలేదు. భారంగా పెద్ద పెద్ద అంగలు వేస్తున్నాడు. బహుశా దూరాన కనపించే ఆ వెలుగే అతని లక్ష్యమేమో. ఆ వెలుగువేపే, పాగి పోతున్నాడు. ఇంతలో తిరుక్కుని ఓ మెరుపు మెరిసింది. ఆ మెరుపుతో పాటు అతనిమస్తిష్కంలో ఓ ఆలోచన మెరిసింది. అంతే...పళ్ళు పట పటాకొరికాడు. అతని హృదయంలో ప్రతీకారజ్వాల ఉద్భవిస్తున్న లేదింది.

"పరంధామయ్యా" అన్నాడు అప్రయత్నంగా కోపంతో. అతని పూర్వ జీవితగాథ ఓకవి వ్రాసిన కథలా కళ్ళకు కట్టినట్లు కనిపించింది...

"అది పల్లెటూరు. తను ధర్మధారం చదువుకుంటే కొజాలని తనకి పూజా పక్షపుటికి తన తల్లి లక్ష్మమ్మ తప్ప యింకెవ్వరూ లేరు అనుకుని ఈ పాడు లోకంలో. ఊరుచివర ఓచిన్న పూరిగుడిసెలో కాపురం. ఉదయాన్నే తన తల్లి మునసబుగారింట్లో చాకిరీ చేయడానికి పోయేది. తన తల్లంటే తన కెంతో ప్రాణం. 10 గంటలకల్లా తన కన్నం తెచ్చేది. భోజనం ముగించుకొని బడికి పోయేవాడు. అప్పుడప్పుడు మునసబుగారింటో ఏదన్నా సుధీర్ఘకార్యం వస్తే తనూ వెళ్ళేవాడు. తన తల్లికి సహాయంగా నీళ్ళు తోడడం దగ్గర్నుంచీ అన్ని పనులూ తన తల్లి, తనూ కలిసి చేసేవారు. మునసబుగారి అమ్మాయి సుజాత తనతో ఎంతో బాగా మాట్లాడేది. అప్పుడప్పుడూ ఎవరూ చూడకుండా ఆవి యిచ్చి తెప్పించేదు కుంటేది. తన దీనస్థితిని చూచి లోలోపల జాలిపడేది ఆ అమ్మాయి. వీరిద్దరు మాట—వీరిద్దరి మా యింటి పక్క యిల్లే—పరుసపరు మాటా అని పిలిచేవాడిని కనిపించినప్పుడల్లా బాగా పలకరించేవాడు.

ఒకసారి మునసబుగారి పెద్దమ్మాయి తనకు కొన్నాళ్ళుచ్చింది. ఆ రోజు తేను వాళ్ళ యింటికి వెళ్ళాను. మునసబుగారు నన్ను నీళ్ళు తోడమన్నారు. తోడుతున్నా ... ఎన్నాసీ ... అంతా పంపా ... తోడి తోడి నా చేతులు నెప్పెట్టాయి. కొండు నిముషాలు కూర్చుందామని యింటలికి వచ్చి కూర్చున్నాను. ఇంతలో సుజాత వచ్చి.....

"రామా! నేను మక్కయ్యతో రేపు పూజ కెళ్ళుతున్నా" అని పలుకరించింది.

నేనేమీ మాట్లాడలేదు.

నా కడుపులో ఆకలి నుంచి దహించి వేస్తుంది. పండిట్లో అంతా పిండారగిస్తున్నారు. నాకా ఘుమఘుమ వాసనచూచి నోరూరింది.

"ఏం! రామూ, అలావున్నావూ?" అంది సుజాత వర్రీ.

"ఆఁ! ఏం లేదు" అన్నా పరధ్యానంగా.

"పోనిలే చెప్పకపోతే" అని ఉసీతో మాట్లాడను అని బుంగమూతి పెట్టి వెళ్ళిపోయింది.

రెండు నిముషాలయ్యాక కత్తో ఏకో పట్టుకొచ్చి "రామూ! యీ లడ్డూంక కావున్నా యనుకున్నావ?" అంటూ జాలోటిచ్చింది. నా ప్రాణం లేచివచ్చినట్లయింది తినటానికి - నోట్లో పెట్టుకొన్నానో లేదో "ఆహ! నీ దుంపతెంచా, నీళ్ళు తోడేశా అని చెప్తే దుష్టపోతులా కూర్చుని లడ్డు పెక్కుతున్నావా? నీ మొహానికి తోడులు లడ్డు కూడా నా" అని నా దిగ్గరకొచ్చి రెండు మొట్టికాయలు మొట్టేసి లాక్కొని, నా పక్కన్ను కుజాతను చూచి "నీకేం పోయేకాల మొచ్చింతే యీపాడు కథవతో నీకు స్నేహమేంటి మట్టి కథవ!" అంటూ సుజాతను ధేమ పట్టుకొని లాక్కుపోయింది మునసబు పరంధామయ్య భార్య కామాక్షమ్మ. నాకు తలతీసినట్లయింది. తలెత్తుకోలేకపోయాను. "మట్టి కథవ" అని ఆమె అన్న ఆ మాటలు నా చెవుల్లో గింగురుమన్నాయి. ఇక అక్కడ వుంటానికి మనసు పొప్పక తలకాయి వంచుకొని చప్పున వెనక్కి పోతున్నా. ఇంతలో పట్టుబట్టలు కట్టుకొని బయటికిపోతున్న పరంధామయ్య ఎదురయ్యాడు. "ఆరి! కథవా! ఆకలికథవి పట్టిన పట్టిన తుదిపట్టులతో ఇంట్లో కనుళ్ళు పడుతుంటే చూడకుండా తాకేస్తావా? పైచిన్నా వుండక్కర్లా?" అంటూ ఇదుపుకొని ఈ ప్రపంచ శాంతిని కాదాడు. నాకు ఏడుపు వచ్చింది. ఎలాగో మిగమిగుకొని యింటికి వెళ్ళి కుక్కి మంచంలో పడుకొని ఏడ్చా. ఎంతసేపు ఏడ్చానో నాకే తెలియదు. అల్లాగేనిద్రపోయా!

"నాయనా! నిద్రపోతున్నావా? లే!" అంటూ లేపింది మామ్మ. నాకళ్ళు ఎర్రగావుంటం చూచింది. "ఏరా నాయనా అలా వున్నావు. ఎందుకేడ్చావ్!" అంది ఆమెతో నంగా. అక్కడ జరిగిందంతా చెప్పాను. నా తల్లి ఓపారి నిట్టూర్చి "అర్భుగాప్పోళ్ళు, సుఖం పేదోళ్ళం. నాళ్ళకు డబ్బా, అధికారం అన్నీ వున్నాయ్. మనం నాళ్ళపనివాళ్ళం. నాళ్ళకు మనం లాంటివుండాలి. ఇంతేరా నాయనా లోకం. పరే అన్నానికిలే" అంది. ఇష్టంలేకపోయినా రెండు మెతుకులు తిని కుక్కిమంచంమీద పడుకున్నా. ఆలా వస్తూ అల్లాగే నిద్రపోయా....

* * *

నాకు స్కూలులో ఎప్పుడూ ఫస్ట్ మార్కులు వచ్చేవి. మాపంతులు పేరయ్యగారికి నేనంటే ఎంతో ప్రీతి. ఎప్పుడూ లాలనగా పలుకరించేవాడు. నాకు చదువుకోవడానికి పుస్తకాలు అందేవికావు సుజాత తనపుస్తకాలు యిచ్చేది. రాత్రిపూట పొయ్యిముందు కూర్చుని ఆ వెలుగులో చదివేవాడ్ని.

అతికష్టంలో బండరాయిలా మూడేళ్ళు దొర్లి పోయాయి. నేను ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష రోజులు. పేరయ్య మాస్టారుగారు నన్ను కార్యాలయానికి చదువుకు పోదుకు రమ్మన్నారు. ఇంకా కాలంలోటు. కార్డు అప్పాయ్ మామాన్‌తోకలసి చదువుకునేవాడ్ని. మామాన్ పుస్తకాలే వాడుకునేవాడ్ని. పాస్ అయిపోయాను. పరీక్షలు వచ్చాయి. బాగా వ్రాశాను. యూనివర్శిటీలో ఫస్ట్‌లో ప్యాస్ అయ్యాను. నన్ను పట్నంకు పైచదువుకు పంపమని అమ్మకు సలహా యిచ్చారు పేరయ్య పంతులుగారు. అమ్మకేమీ మాట్లాడ లేక తలవంచుకొని పెట్టెలికి వెళ్ళి దుఃఖాన్ని అణుచుకొంది. అదిగ్రహించిన మాస్టారు-

"చూడు లక్ష్మమ్మా! మీ బాధలన్నీ నాకు తెలుసు. అబ్బాయి చాలాబుద్ధిమంతుడు, పైకి వస్తాడు. వాడికి ఏ యిబ్బందీ కాకుండా నేను చూస్తాను. పట్నంలో చాలమంది నన్న ఎరుగున్నవాళ్ళు వున్నారు. వాళ్ళ యిళ్ళల్లో భోజనానికి వారాలు కుదురుస్తాను. పుస్తకాలంటావా మామాడితో కలసి చదువుకుంటాడు. తీతంలేదేమ లేదు. స్కాలర్‌షిప్ యిచ్చారుగా, ఏమంటావ్?" అన్నారు.

"సరే! మీయిష్టం, నేను చెప్పేదేముంది. మీ చేతులమీదుగా పైకి లాక్కొచ్చారు" అని నాతల్లి తిరిగి "ఏమోలెలిబాబండి. ఒట్టి అమాయకుడు. పట్నం వాసం, ఎట్లా వుంటాడో ఏమో" అంది నుజాతల్లిని తల్లిప్రేమను వొలకబోస్తూ.

"ఆఁ! ఏం ఫర్వాలేదు. అన్నీ నేను చూసుకుంటాగా" అన్నారు మాస్టారు. "రేపు బుధవారమే ప్రయాణం. సిద్ధంగావుండు. కాలికి తగిలే రోజులు దగ్గరకొచ్చాయి" అన్నారు. నేను సరేనని వచ్చేశాను. పట్నం ప్రయాణం దగ్గర పడుతున్నకొద్దీ నాకు ఆందోళన అయింది. పట

కేరళలో శాంతి భద్రతలను భగ్నం చేస్తున్న ప్రతిపక్షాల నిజస్వరూపం

అభివృద్ధి నిరోధక శక్తులకు కాంగ్రెసు, ప్ర. సో. పార్టీల మద్దతు

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా బిల్లు, భూసంస్కరణల బిల్లు అమలుజరిగితే కాథలిక్ మతాధిపతుల, భూస్వాములపీడన అంతమౌతుంది. ఇటువంటి అభివృద్ధికర బిల్లులు చట్టాలు కాకముందే కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఎలాగైనా కూలదోయాలని పీరు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. కేరళలో ప్రధాన ప్రతిపక్షాలైన కాంగ్రెసు, ప్ర. సో. పార్టీలవారు ఈ ప్రజాపీడకుల ప్రయోజనాలను రక్షించడానికి పూనుకున్నారు. విద్యాబిల్లును, భూసంస్కరణ బిల్లును వ్యతిరేకిస్తూ తమ నిజస్వరూపాలను బైటపెట్టుకున్నారు. ఈ నాడు వారు సాగిస్తున్న ఆందోళన అంతర్యం ఇదే.

కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడి యించుమించు 16 నెలలు కావస్తున్నది. ఈ పదహారు నెలల్లోను ప్రభుత్వం అమలుబరిచిన రాజకీయ విధానాలను, ప్రజల ప్రయోజనాలు కాపాడేందుకు కోసం అది తీసుకున్న చర్యలను, అమలు జరిపిన చట్టాలను, అదే సమయంలో ప్రతిపక్షాలు అమలుబరిచిన ధోరణులను పరిశీలించవలసి వుంది.

ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అధికారం స్వీకరించిన రోజునే ఒక విచ్ఛిత్తివేస్తూ ప్రతిపక్షాల నిర్మాణాత్మకంగా చేసే ప్రతీ విమర్శను, సూచనను ప్రభుత్వం తప్పక పరిశీలించుకుందని హామీ యిచ్చారు. ప్రజల క్షేమాన్ని, ప్రయోజనాలను గీటురాయిగా పెట్టుకొని ప్రతిపక్షాలు వ్యవహరించాలని కోరారు.

కాని మరుసటి రోజునుండే ప్రధాన ప్రతిపక్షాలైన కాంగ్రెస్, ప్ర. సో. పార్టీలు గుడ్డి కమ్యూనిస్టు వ్యతిరేకతతో ప్రవర్తించడం మొదలు పెట్టాయి. ప్రజల ప్రయోజనాలకు బదులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలే ప్రాధాన్యతనుచ్చారు. కమ్యూనిస్టుపార్టీ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రవర్తిస్తోందనీ, నియంతృత్వం చెలాయిస్తోందనీ, పార్టీ విధానాలు అమలుబరిస్తోందనీ అందుచేత "కమ్యూనిజంనుండి కేరళను రక్షించడానికి అన్ని ప్రజాస్వామ్యశక్తులు ఏకంగావాలి" అని ఆందోళన ప్రారంభించాయి.

కేరళ ప్రభుత్వ ప్రజాహిత చర్యలు

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం అమలు జరిపిన విధానాలు నియంతృత్వంతో కూడినవో, లేక ప్రజల ప్రయోజనాల కనుగుణ్యమైనవో నిష్పక్షపాతంగా పరిశీలించినవారి కెవరికైనా బోధపడుతుంది.

అధికారంలోకి వచ్చిన మరుసటి రోజునే రాజకీయ వైదీలందరినీ విడుదలచేసి వారిపై నున్న కేసులను కేరళ ప్రభుత్వం ఎత్తివేసింది.

కరాచీ కాంగ్రెస్ తీర్మానాన్ని కాంగ్రెసు మంత్రులు ఆచరణలో పెట్టకపోయినా తొలిసారిగా భారత దేశంలో తమ జీతాలను రు. 500/- లకు కేరళ మంత్రులు తగ్గించుకున్నారు.

7 లక్షల ఎకరాల ప్రభుత్వబంజర్లను భూమిలేని పేదలకు పంచడానికి నిర్ణయించి అందుకు అన్ని పార్టీలలో కూడిన సలహా సంఘాలను ఏర్పర్చి అనువైన చర్యలను తీసుకున్నారు.

పెద్ద పెద్ద భూస్వాములైన, ఎస్టేట్ యజమానులైన వారి వ్యవసాయాలపై పన్ను విధించి అదనపు ఆదాయాన్ని సంపాదించి తొలిసారిగా భారతదేశంలో స్వయం సంపూర్ణమైన బడ్జెట్‌ను తయారు చేశారు. బియ్యం, వస్త్రాలు తదితర అనేక ప్రజావసరవస్తువులపై అమ్మకం పన్ను తొలగించారు.

అన్నివర్గాల వారి విచారాలను త్రైపాక్షిక సంప్రదింపులద్వారా పరిష్కరించే పద్ధతి ప్రవేశపెట్టారు. న్యాయమైన, శాంతియుతమైన ప్రజాఉద్యమాల్లో పోలీసులు ఎట్టిజోక్యం కల్గించుకోరని, యజమానులపక్షం వహించరని స్పష్టంచేశారు.

కరిష్మతీతం వెయ్యిరూపాయలకు మించకూడదని నిర్ణయించి, ఎస్. జి. వో. లకు, ఉపాధ్యాయులకు, గ్రామోద్యోగులకు జీతాలను పెంచారు. ఇందుకు ఏటా రు 2కోట్ల 50 లక్షల అదనంగా కేటాయించారు. ప్రభుత్వం క్రింద నున్న మోటారు రవాణా తదితర పరిశ్రమల్లోనివారి జీతాలను పెంచారు.

అంతేగాదు. అధికారంలోకి వచ్చిన వెంటనే భూములనుండి ఒక్కరాలుదారునుకూడా తొలగించకుండా గ్యారంటీ చేస్తూ చేరుళ్లి నిషేధం ఆర్డినెన్సు ప్రకటించారు. ఆ తరువాత చట్టపరంగా తుణ విమోచన చట్టం, వ్యవసాయ కూలీలకు కనీస జీతాల చట్టం తీసుకొనివచ్చారు. చరకట్ట నిషేధం బిల్లును, అన్నిటికంటె ముఖ్యమైన భూసంస్కరణల బిల్లును ప్రవేశపెట్టారు.

అన్ని రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలు భూ సంస్కరణలను వాయిదా వేస్తూ, ప్రణాళికా ఉపసంఘం చేసిన సూచనలను బుట్టదాఖలు చేస్తూంటే ఉపసంఘం సూచనల మేరకు యూ. 3600 ఆదాయంగల భూమిని గరిష్ఠపరిమితి నిర్ణయించారు.

పరిపాలనా యంత్రాంగాన్నంతను సంస్కరించి అధికారవికేంద్రీకరణను, ప్రజాస్వామ్య పద్ధతులను ప్రవేశపెట్టడానికి కమిటీని నియమించారు. సామ్రాజ్యవాదులు నిర్మించిన నిరంకుశ ప్రభుత్వ యంత్రాంగాన్ని సంస్కరించడానికి కేరళకమ్యూనిస్టు ప్రభుత్వం భారతదేశంలో మొట్టమొదటిసారిగా తలపెట్టింది.

ఆంధ్ర నంటి చోట్ల కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రతిపక్షాలకు అనధికార సంస్థల్లోని ప్రాతినిధ్యం ఇవ్వకుండా ఉంటూంటే కేరళలో ఎంతో ఆదర్శవంతంగా కమ్యూనిస్టు ప్రభుత్వం వ్యవహరించింది. రాష్ట్ర ప్లానింగ్ సలహాసంఘంలో మొత్తం 21స్థానాలకు నల్గురుమాత్రమే కమ్యూనిస్టులున్నారు. శాసనసభలో తమకు హెచ్చుస్థానాలున్నప్పటికీ అన్నిపక్షాలకుసమాన ప్రాతినిధ్యం యిచ్చారు. జిల్లాబోర్డ్ కౌన్సిళ్ళలో మొత్తం 208 సభ్యులకు కమ్యూనిస్టులు 75 మంది మిగిలిన వారందరు ప్రతిపక్షాలవారే. రాష్ట్ర పారిశ్రామిక సంబంధాల బోర్డులో అన్ని ట్రేడ్ యూనియన్లకు సమాన ప్రాతినిధ్యం యిచ్చారు.

కేరళ ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్నట్లు ఇందులో ఏవి నియంతృత్వ చర్యలు? ఏవి పాక్షిక తత్వంతో కూడినవి? ఏవి ప్రజాస్వామ్య విరుద్ధమైనవి?

కేరళ ప్రభుత్వం అమలుచేస్తున్న యీ సంస్కరణలు ఎవరి ప్రయోజనాలు రక్షిస్తున్నాయి? పెద్ద భూస్వాములు, స్వదేశీ, విదేశీ తోటల యజమానులు, పెట్టుబడిదారులు, నిరంకుశ ప్రభుత్వోద్యోగులు - వీరి ప్రయోజనాలనా? లేక రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, ఉపాధ్యాయులు, ఎస్. జి. వోలు, గ్రామోద్యోగులు తదితర ప్రజానీకం ప్రయోజనాలనా? ఈ నూటిప్రశ్నకు కేరళ ప్రతిపక్షాలు జవాబు చెప్పాలి. ఈనాడు వారు సాగిస్తున్న ఆందోళన ఎవరి ప్రయోజనాల రక్షణకు సాగిస్తున్నారో చెప్పాలి. కేరళలో విపత్తు ఎవరికి ఏర్పడిందో చెప్పాలి.

అలజడికగల అంతరార్థం

కాని కేరళ ప్రతిపక్షాలు చేస్తున్న అలజడిలో, గడ్డలిలో ఈ ప్రశ్నకు సమాధానం కంచుకాగడా వేసినా కనబడదు.

ఈనాడు విద్యార్థుల అణా ఆందోళనను రాష్ట్ర న్యాయిత ఆందోళనగాచేసి అరాజక చర్యలకు, విధ్వంసక విధానాలకు పురిగొల్పి తద్వారా అల్లకల్లోలానికి పీరుచేసిన ప్రయత్నం ఇది మొదటిసారి కాదు. పదిదాని తరువాతి ఒకటిగా పీరు పదహారు నెలల్లోనూ ఈ పిరి కులపనియ్యని ఆందోళనలు, అల్లకల్లోలాలు రేపుతూనే ఉన్నారు.

ఏది ప్రజాస్వామ్యం?

కమ్యూనిస్టు మంత్రివర్గం రాజకీయ ఖైదీలను విడుదల చేసినందుకు రాష్ట్రంలో అరాజకత్వం ఏర్పడిందని మొట్టమొదటిసారిగా పీరు గందరగోళం లేవదీశారు. తిరుకొచ్చిలో శ్రీ తానుపిళ్లే ముఖ్యమంత్రి అయినప్పుడు, స్వర్గీయ ప్రకాశం ఆంధ్రలో ముఖ్యమంత్రి అయినప్పుడు రాజకీయ ఖైదీలనేగాక సామాన్య ఖైదీల నందరినీ విడుదల చేశారు. అప్పుడు అరాజకత్వంరాలేదు. కాని కమ్యూనిస్టు మంత్రివర్గం ఆ పనిచేస్తే అరాజకత్వంముంచుకొచ్చిందన్నారు. అంతటితో ఆగలేదు. అరాజకత్వం వచ్చేసింది గనుక రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టాలని మరో పాలిసీ చేశారు. ప్రజలెన్నుకొన్న ప్రభుత్వాన్ని, శాసనసభలో మెజారిటీ ఉన్న ప్రభుత్వాన్ని తొలగించడం ఏ ప్రజాస్వామ్య సూత్రం ప్రకారం సబబో వారు చెప్పలేరు!

ప్రజా ఉద్యమాలను అణచడానికి పోలీసులు ఇక వినియోగించబడరని ప్రభుత్వం ప్రకటించడంతో "అదిగో పోలీసుల అధికారాలనుహరిస్తున్నా"రని గగ్గోలు మొదలుపెట్టారు. పోలీసుల పాయంతో కూలీలను, కార్మికులను అణచివేయడానికి అలవాటుపడ్డ భూస్వాములు, తోటల యజమానులు తమ ధన ప్రాణాలకు ముప్పువాటిల్లిందని కాకిగోల ప్రారంభించితే దానికి తంతెపాటుపాడి రాష్ట్రంలో శాంతి భద్రతలు నశించాయని గందరగోళం లేవదీశారు.

కాని వాస్తవానికి జరిగింది ఎక్కడాలేని స్వేచ్ఛ కేరళలో రాజకీయ పార్టీలకు కల్గింది.

"పోలీసులను ఎందుకు ప్రయోగించరో చూస్తాం"

ఎవరికీ శాంతి భద్రతలులేవని ఆందోళన మొదలుపెట్టారో వారే వాటిని భగ్నంచేయడానికి ఈ అరాజకాన్ని వినియోగించుకో మొదలు ప్రారంభించారు.

ఇంకా భూములను దుంచడానికి కొన్నిచోట్ల భూములలోకి అక్రమంగా ఎవరూ దిగకుండా ప్రభుత్వం ప్రయత్నించితే కాంగ్రెస్, పి. ఎస్. పి. ఆ కట్టుదిట్టాలలో అక్రమ ఆక్రమణలను గమనించి కాపలాపోలీసుల సోదర్యం ప్రారంభించాయి. తండ్రి వాలంటీర్లు అరెస్టు అయ్యారు. అదే సమయంలో "ఫ్రీ కాలో కలెక్టరేట్" అని తిరువనంతపురంలో కలెక్టరు కార్యాలయాన్ని స్తంభింపజేసే ఉద్యమాన్ని పి. ఎస్. పి. ప్రారంభించింది. ఈ రెండు ఉద్యమాలలో ప్రజలను ప్రభుత్వానికి ఉసిగొల్పుతానని ప్రయత్నించారు. బలవంతు భూములు పంపకానికి అన్ని పార్టీలలో సహకారసంఘాలను పెట్టే అంశాలలో పీరు పార్టీలనేర్పన్న విషయం, త్రిచూర్ సత్యాగ్రహం ఎందుకు జరుపుతున్నారో తెలుపుతూ కనీసం మెమొరాండం కూడా యివ్వలేదన్న విషయం తెలుసుకున్న ప్రజలు పరిచోకాలను సత్యాగ్రహాపోరాటాలను అసహ్యించుకోవడం మొదలు పెట్టారు. ప్రభుత్వం వేసిన అనధికార సంఘాలలో ప్రతిపక్షాల పార్టీనాయకులు లేవని గుర్తించారు. దానితో ఈ ఉద్యమాలు చల్లారాయి.

ఈలోగా కమ్యూనిస్టు శాసన సభ్యులను కొందరిని కొనివేసి మంత్రివర్గాన్ని పడగొట్టడానికి డబ్బుసంచులు సంగలంలోకి దిగాయి. బాలకృష్ణ పిళ్ళై అనే కమ్యూనిస్టు శాసనసభ్యునికి లక్షరూపాయలు యిస్తానని ఆశపెడ్డ కుట్రవంతకూ అతడు బైటపెట్టేసరికి రాష్ట్రమంతటా ఎంతో సంచలనం కల్గింది.

'క్విడ్ ప్రో ప్రో' సాయుధదళాల నిర్మాణం

కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని కూలద్రోయడానికి చేసిన ఇట్టి ప్రయత్నాలన్నీ విఫలం గావడం, రోజురోజుకు అభివృద్ధికర సంస్కరణలు అమలు జరుపుకుంటూ మంత్రివర్గం ముందుకు పోవడంతో కేరళలోని కేథలిక్ భూస్వాములు, తోటల యజమానులు, వారితరఫున ఉన్న కాంగ్రెస్, పి.ఎస్.పి., ముస్లింలీగులు ఏకమై మరింత చట్టవిరుద్ధపద్ధతులకుదిగాయి. కమ్యూనిస్టులనుండి ఆత్మరక్షణ పేరుతో సాయుధ బలంకీరుదళాలను ఏర్పరచసాగాయి.

క్రైస్తవ మతగురువుల పర్యవేక్షణక్రింద ఒక్కకొట్టాయం జిల్లాలోనే 25 వేలమంది 'క్రిస్టోఫర్లు' తర్ఫీదుచేయబడ్డారు. చర్చి ఆవరణల్లోనికి తీక్ష్ణాలు, కాగితాలు చుట్టిన ఇనుపపూలకు కాంగ్రెసు జండాలు తగిలించుకొని కమ్యూనిస్టుపార్టీ సభలకై, ఊరేగింపులకై దాడులు చేయడం పరిపాటిగా నిత్యకృత్యం. ప్రతిపక్షాలు ప్రారంభించే ప్రతిపోరాటానికి పీరు వలంటీర్లుగా వెళ్లారు. స్వస్థలంలో వీరికి రోజుకు రు. 3/-, యితరచోట్లకు వెళితే రు. 6/- చేటా యిస్తారు. క్రిస్టోఫర్లు కమ్యూనిస్టులతో ఘర్షణలుపడితే - వాటిని కాంగ్రెస్, పి. ఎస్. పి. నాయకులు కమ్యూనిస్టుల దౌర్జన్యకర్యలంటూ లోకానికి చాటుతారు. ఇదీ వారి ఏర్పాటు!

ప్రతిపక్షాలు ఎవరి ప్రయోజనాలను రక్షిస్తున్నాయి?

కాని ఇంత గందరగోళం చేసుకు కేరళ ప్రతిపక్షాల నిజస్వరూపం మాత్రం బయటపడకుండా దాగలేదు.

కమ్యూనిస్టుప్రభుత్వం ప్రకటించిన విద్యాలయాల బిల్లుకలగ, ప్రభుత్వ విద్యాలయాలకు కిట్చే కోట్లకొలది రూపాయల గ్రాంటు దుర్వ్యయం కాకుండా, ఉపాధ్యాయుల నోరుకొట్టి కేథలిక్ మత గురువులు ఎస్టేట్లు సంపాదించకుండా చేయడానికి వీలవుతుంది. భారత జాతీయోద్యమానికి వెన్నుపోటు పొడిచిన కేరళ కేథలిక్కుల గుత్తాధిపత్యాన్ని విద్యారంగంలో కొంచమైనా పడలించడానికి తోడ్పడే ఈ బిల్లును జాతీయవాదులుమని చెప్పుకొనే కాంగ్రెసువారు, సోషలిస్టులమని చెప్పుకొనే ప్ర. సో. పార్టీవారు బలపరిచారా? లేదు. కేథలిక్ అభివృద్ధి నిరోధకుల పక్షానే నిలబడి తిరువనంతపురంలో జరిగిన విద్యాబిల్లు వ్యతిరేక ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ బిల్లును కేంద్రప్రభుత్వం ఆమోదించకుండా సుప్రీంకోర్టుకు పంపేటట్లు చేశారు. ఉపాధ్యాయులకు క్షేమం చేకూర్చేటంతటి తమప్రాధ్యాన్ని రాజకీయ ప్రయోజనమే ప్రధానమని నిరూపించుకున్నారు.

విద్యాసంస్థల్లోని ఏర్పాటులపై కేథలిక్ మత గురువులు, ప్రతిపక్షాలవారు తీవ్రాందోళన చేశారో, ఏవిధ రాజ్యాంగ చట్టానికి విరుద్ధమన్నారో ఆ క్లాజులన్ని సక్రమమైనవనీ సుప్రీంకోర్టు తీర్పుచెప్పడంతో వీరు చేసినదంతా అక్రమందోళన అని రుజువైంది.

గాంధీజీని హత్యచేసినప్పుడు విద్యార్థులు సంతాప ప్రదర్శనలు జరపడానికి అధ్యంతరం తెలిపిన ఈ కేథలిక్ మతగురువులే నేడు విద్యార్థుల అణా ఉద్యమాన్ని దగ్గర ఉండి ప్రోత్సహించి నడిపించారు. ఏ కర్రతోనైనాసరే కాంగ్రెస్, ప్ర. సో. పార్టీలకు కాలలసిందే కమ్యూనిస్టులను కొట్టడమే గనుక పీరు ఈ అణా ఆందోళనకు వారి వెనుకనున్న కాథలిక్ మత గురువులకు కావలసిన మద్దతంతా యిచ్చారు.

యావద్భారతదేశానికి ఆదర్శప్రాయంగా చెప్పుకోవలసిన కేరళ భూసంస్కరణల బిల్లును కూడా కాంగ్రెస్, ప్ర. సో. పార్టీలు అనేక కుంటిసాకులతో వ్యతిరేకించి తమ అసలు గుట్టును బైటపెట్టుకొన్నారు.

భూస్వాములు భూములు అమ్ముకోడానికి ఒక సంవత్సరం గడువు యివ్వాలనీ, మార్కెటు రేటునుబట్టి నష్టపరిహారం యివ్వాలనీ కాంగ్రెసువారు సవరణలు సూచించారు. కాంగ్రెస్ సంస్థ, ప్లానింగ్ కమిషన్ చెప్పిన సూత్రాలనే వ్యతిరేకించి తాము రక్షించగోరుతున్నది భూస్వాముల ప్రయోజనాలేనని నిరూపించుకున్నారు. అల్లాగే వరకట్నం బిల్లును కూడా వ్యతిరేకించారు.

శ్రీ తానుపిళ్లే జన్మీకరణబిల్లులో భూస్వాములకు తక్కువవిస్తీర్ణపరిహారం యిచ్చారని వాదించారు.

ఆర్. యస్. పి. నాయకులు భూసంస్కరణలబిల్లుపట్ల తీవ్రంగా లేదని బిల్లును వ్యతిరేకించారు. అందరి ఆశయం ఒకటే. ప్రభుత్వం తీసుకొని వచ్చిన బిల్లును వ్యతిరేకించడమే.

దేవీకుళం తీర్పు

కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర అనంతరం దేవీకుళం ఉపఎన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థికి అఖండమెజారిటీ కట్టబెట్టి కేరళ ప్రజలు తమ గాఢ విశ్వాసం ప్రకటించారు. ప్రతిపక్షాలన్నీ సంవత్సరమంతా చేసిన ప్రచారమంతా అబద్ధమని నిరూపించారు. ప్రతిపక్షాల ప్రవర్తనపై తిరుగులేని తీర్పు యిచ్చారు.

కాని కేరళ ప్రతిపక్షాలు ప్రజలిచ్చిన ఈ తీర్పును ఏమీ బాగుచేయలేదు. తమ ప్రజాస్వామ్య విరుద్ధ విధానాలను మార్చుకోలేదు. మళ్ళీ మళ్ళీ రాష్ట్ర మంతటా ప్రదర్శనలు, ఆందోళనలు, అల్లకల్లోలం లేవదీశారు. కేంద్ర ప్రభుత్వం ఏ విధంగానైనా జోక్యంకల్గించుకోవేటట్టు చేయాలని చూశారు. కేరళధర్మక్షేత్రవారు, ప్రజాస్వామ్యవాదులూ అందరూ కేరళ పరిస్థితులను నిష్పక్షపాతంగా పరిశీలించడమేగాక ప్రతిపక్షాల అరాజకచర్యలను నిరసించడం విశ్వజనీధర్మం.

శ్రీ పరకాల పట్టాభిరామారావు

నా కథ - ఒకవ్యథ

(వెనక పేజీ తరువాయి)

ఇంతలో "అబ్బాయి! వచ్చేస్టేషన్ మద్రాసు ఆర్మీ సర్దులో" అన్నారు మాస్టారు. అన్నీ సర్దుకుని సిద్ధంగా కూర్చున్నా. ఆ మద్రాసు రానే వచ్చింది. స్టేషన్ నుండి బయటపడ్డాం.

అబ్బా! ఎంతజాగుంది మద్రాస్!! భూమి యీనిండా అన్నట్టు ఎక్కడ గూచి నా జనంతో వచ్చేశాక్లు, పోయేశాక్లు. ఎంతఎత్తిడి, ఎంత పెద్ద భవనాలు, నాకు చాలా ఆశ్చర్యం కలిగింది. అలా ఆలోచనలతోటి ఆనందంతో బజారు వెంబడి నడుస్తున్నా పట్టణం అందం ఆస్వాదిస్తూ. "ఈ బజారులో నా స్నేహితుడున్నాడు పోదాం పదండి" అన్నారు మాస్టారు. ఆ రాత్రి అక్కడ గడిపాం. మరుసాడు కాలేజీలో జేరాం. క్రమంగా రోజులు గడిచిపోతున్నాయి. అమ్మ నప్పుడప్పుడు రాయిస్తున్నా. అట్లాగే రెండేండ్లు గడిచి పోయాయి అకస్మాత్తుగా ఒకరోజున మా అమ్మకు చాలా జబ్బుగా వుందని పుత్తూరం వ్రాశారు మాస్టారు. మా వూరు వెళ్ళాను.

మా అమ్మకుంచంలో మూలగుతుంది. ఆరోజే మా దురదృష్టంకొద్దీ మాస్టారు ఆ వూరు నుండి బదిలీ అయ్యారు. నాచేతిలో చిల్లి గవ్వ కూడాలేదు. అమ్మకు వైద్యం చేయించాలి. తలుచుకుంటే నాకు మనెచ్చెమటలు పోశాయి. ఆవూరు గవర్నమెంటు డాక్టరు దగ్గరకువెళ్లి రమ్మని అడిగాను. 30 రూపాయలు కావాలని అడిగాడు. నాదగ్గర 20 కాసులు కూడాలేవు ఇక గత్యంతరంలేక పరం ధారయ్యగారి యింటికి వెళ్ళి నిజానికి మా అమ్మ సెలకు 5 రూపాయలయినిచ్చి అన్నం పెట్టేట్టు వాళ్ళింట్లో పనికి కుదిరింది. ఇంతకుటుంబ డబ్బు అవసరమెచ్చి నాకీ అన్నా అడిగి తీసుకోలేదు. తప్పకుండా యిస్తాడు అని అనుకుంటూనే వారియిల్లు చేరా. లోపల అడుగుపెట్టా. పరంధామయ్య లోపల పడక్కుర్చీలో కూర్చుని చుట్ట కాలుస్తున్నాడు. దగ్గరగా వెళ్ళి నా పరిస్థితి చెప్పాను. చిన్నగా దగ్గా.

"ఎవరూ!" అంటూ నా వంక తిరిగి ముఖం మటుమటు మాడ్చుకుంటూ 'రాయుడా రారా, రా ఎప్పుడొచ్చావ్? చాలా రోజులైంది చూసి. కులాసానా?'

"ఆఁ కులాసేనండీ అన్నాను చిన్నగా. నాకేమాగ "ఆఁ! ఏం పని మీద వొచ్చావ్!" అన్నాడు "మా అమ్మకు చాలా జబ్బుగావుంది. ఇంతమటుకు మిమ్మల్ని ఎప్పుడూ డబ్బుఅడగలేదు, దయుంచి మాకివ్వాలిసినదాంట్లో ఒక 50 రూపాయలు యిప్పించండి" అన్నాను దీనంగా. "ఏంటేంటీ! మీరా! నేనా! డబ్బు బియ్యాలి అనుకు మీరు చేసి వచ్చిన పనేంటిరా! అన్నం పెట్టడమే దండగ. ఏదో ఆడుకోడా అని రెండు మెతుకులు మెహర్బానేశాను. అంతేగాని మీ కేమిచ్చవసరంలా" అన్నాడు కోపంగా. "తేచ్చుకోకపోతే ఎప్పుడు నెలకు 5 రూపాయలు ఇస్తాను అని చెప్పారట. ఏదో యిబ్బందొచ్చి అడిగా" అన్నాను. "ఇబ్బంది! హుహుం! మీకా యిబ్బంది. పోయి ఆ యీరణ్ణి అడిగి తెచ్చుకోమను. పని చేసిందా పాడా, ఎప్పుడూ ఆడితో కులకటమే" అన్నాడు. వీరదు...కాపాడుదుయం దహించుకుపోయింది, మా అమ్మ తమ్ముడూ ...అని కోరారా పిలిచే వీరదు... అటువంటి వాడితోనా మా అమ్మ... ఛ...అబద్ధం! యిదంతా డబ్బు యివ్వడానికి అడ్డంగా వంక అని అనుకుంటుండగానే 'సిద్ధంలేకపోతే సరి అన్నే అడగమను పో!' అన్నాడు. "పరంధామయ్యా"! అన్నాను కోపంగా పళ్ళు పటపట కొరికి.

"ఏరోయ్! చిన్నా పెద్దా లేకుండా అవుమర్యాదగా యిష్టం వచ్చినట్లు వాగేస్తున్నావే? పరంధామయ్యా! బొడ్డుకోసి పేరు పెట్టావా ఏం. పిచ్చిపిచ్చి పేషాలు మేయక నోరు మూసుకొని ఆ కోపం చూపు అమ్మమీద చూపెట్టు పో" అని నన్ను చెయ్యిపట్టుకొని బరబర బయటకు యీడ్చి తక్కున తలుపు వేశాడు. ఇక అక్కడ ఒక్క క్షణం వుండలేక యింటికివచ్చా. నామనసేం బాగోక అటూయిటూ తిరుగుతున్నా. "ఏం నాయనా ఏంజరిగింది" అంది అమ్మ. అక్కడ జరిగిందంతా చెప్పా. అమ్మ కలకలా ఏడ్చింది. ఆ ఏడుపే రోగాన్ని పెద్దదిచేసింది. అమ్మకు చాల ప్రమాద పరిస్థితులొచ్చాయి. "ఆకలి, ఆకలిరాజా" ప్రాణం తీసేస్తుందిరా, పట్టెడన్నం - తెచ్చిపెట్టరా అంది పోయే ప్రాణాన్నా పుకుంటూ. ఎట్లాగైనా అమ్మను బ్రతికించుకోవాలి. ఆలోచించా. అర్ధరాత్రి ... కాకిచీకటి, ఏం చెయ్యాలో అర్థంకాలా. ప్రకృతిఅంతా ప్రశాంతంగా వుంది. జీవులంతా నిద్రాదేవి వొడిలో ఓలలాడుతున్నారు. ఏం చెయ్యాలి! ఒక్కటే పని! క్షణంలో భాగ్యవంతుడనౌతా. కాని...అంతరాత్మ ఒకటేపు అడితప్పు, అన్యాయం అంటోంది. మళ్ళీ యింకోటేపు...ం

"అమ్మ! మీ అమ్మను ఎట్లాగైనా బ్రతికించుకో నీ తల్లిపోతే లోకంలో నీకు దిక్కెవరు? 'నా' అన్నవాళ్ళుండరు. నీ మొహానికి ముష్టికూడా వేయరు. ఇప్పటికైనా మించిపోయిందిలేదు. పో! మీ అమ్మను బ్రతికించుకో!"

"పోతాను, నా తల్లిని బ్రతికించుకుంటాను. ఒక్కరాత్రిలో యీ పాడు దరిద్రాన్ని నిర్మూలిస్తాను" అన్నాను అప్రయత్నంగా.

"అగు! నీవు చేసేపని ఎటువంటిదో ఆలోచించావా! పొరపాటున పట్టుబడితే నిన్ను 'దొంగ' అని లోకం కోడై కూస్తుంది. సంఘం నిన్ను వేలెత్తి చూపదూ? నీ తల్లి ఆ వార్తవిని కుమిలి కుమిలి ఏడ్చిచస్తుంది. పోలీసులు నిన్నునిర్దాక్షిణ్యంగా జైల్లో తోస్తారు డిగ్రీ వుంచుకొని దొంగవౌతావా? నీవు చదువుకుంది యిందుకేనా? కైలాసగోడల మధ్య నీ చదువు పాస్థకం చేద్దామనుకున్నావా? ఊఁ! మాట్లాడవే, చెప్పు. దీనికి సమాధానం చెప్పు" అంది పెద్దపెట్ట అంతరాత్మ.

"ఊఁ! పిచ్చివాడా! పనుకోసం, ప్రతిష్టకోసం కన్నతల్లినిచంపుకుంటావా? పెద్దవడుపు చదివి కన్నతల్లికి కూడుపెట్టలేని వాడనిపించుకుంటావా? ఎన్నాళ్ళని నిన్ను నీ జీవితం అనుభవిస్తావ్? ఛీ! నీ తల్లిని బ్రతికించుకో. సంఘంకోసం త్యాగంచేయడకు. ఆత్మబలం వుంటే ఏపనైనా చేయవచ్చు - డబ్బుంటే నిన్ను యీ గుడ్డిసమాజం గౌరవిస్తుంది. నిన్ను బిందుల్లో పూజిస్తుంది. ప్రజలు కాపలపిండి డబ్బు దాంట్లో నేవుంది గౌరవం! దాంట్లోనేవుంది అధికారం! ఏం అట్లా దిక్కుమాలినమాస్తావే కరుణం! వెంటనే కిడుకు" అంది రెండో అంతరాత్మ. నాకు అదేమంచి దనిపించింది. ఆలోచించాను. నా మస్తిష్కంలో మెరిసింది ఒక్క పరంధామయ్య యిల్లే. తిన్నగా వెళ్ళాను. బయట కాపలాగురవయ్య గుర్రపెడుతున్నాడు. సాహసించి గోడదూకి ఆవరణలో ప్రవేశించాను. మొదటిది...రెండోగది... దాటా. లోపల ఏదో చప్పుడౌతుంది. పరంధామయ్య, కరణం కాపయ్య డబ్బు లెక్కపెడుతున్నారు. వాళ్ళముందు ఏవో వస్తువులుకుప్పగా వున్నాయి. బహుశా భాగాలు పంచుకుంటున్నారు. హుం, ఏంమనుష్యులు. పగలు పెద్దమనుష్యులు, రాత్రులు గడకొంగలు ఇస్త్రీరుడతల మధ్య తమ గొప్పతనాన్ని యిముడ్చుకొంటారు. పగలంతా పలుందాగా తింటారు. అధికారం ఫలాయిస్తారు. ప్రజలు వాళ్లనే గౌరవిస్తారు. వాళ్లకే అధికారం యిస్తారు. పొదుపుకాదు. కాను లేనివాడు పోతేపోతేలేదు" అన్న సూక్తిజాలా మెదిలింది. ఆలోచిస్తూ ముందడుగేశాడో అక్కడున్న జల్లకాలికి గట్టిగా తగిలింది బల్లమీద చెంబుక్రిందపడి పెద్దశబ్దం కలిగింది. ఎవరూ? అంటూ యివతలికి వచ్చారు పరంధామయ్య. కత్తి కొద్దిపరుగుతీశా. రెండోగది ... మొదటిగది దాటా; యింతలో "దొంగ! దొంగ!" అన్న పెద్దపెద్ద కేకలు వినిపించాయి. నాకు ముచ్చెమటలు పోశాయి. కాలు ముందుకు సాగలా, యింతలో ఆ పొదుకుక్క వెంట బడింది. గోడ దూకదామని కాలు కేళా. కాలు జారింది. ఓ పెద్దరాయి వచ్చి నా తలకు భారంగా తగిలింది. అంతే...నేను స్పృహ కోల్పోయా. తరువాత ఏం జరిగిందో నాకు తెలియదు.

నేనులేచేప్పటికి పోలీస్‌స్టేషన్‌లో జెంచిమీద పడుకోబెట్టి వున్నాను. చిన్నగాలేచిఎక్కిచూడలేక నీస్తబ్ధంలో అమాయకంతో తలకంచుకున్నాను. నాకు రెండేండ్లు కఠినశిక్ష విధించారు. జైల్లో వెళ్ళటానికి తీసుకెళ్ళుతున్నారు. జైల్లో కూర్చోబెట్టారా ప్రశాంతంగా వుండకో మో ఆలోచించటం మొదలుపెట్టా. ఇంతలో నా మొదటి అంతరాత్మ "పిచ్చివాడా! నేచెప్పితే విన్నావా? దొంగతనానికి పోతివే; యిప్పుడేంచేస్తావ్. మీ అక్క హీనపుచాపు చస్తుంది. యీడ్చేసే దిక్కుకూడాలేదు. నీ భావిజీవితాన్ని ఆలోచించావా? ఎట్లా బ్రతుకుతావు ఎట్లా తలెత్తుకు తిరుగుతావ్? నీ తల్లిని ఎలారక్షించుకొంటావ్? జైలు గోడలమధ్య మూర్చిని ఏమనవ్? అంతే నీకర్మ" అంది. ఇంతలో రెండో అంతరాత్మ అందుకొని

"ఇప్పటికైనా మించిపోయింది లేదు. తప్పించుకో పారిపో మీ అమ్మను బ్రతికించుకో" అంది.

"తప్పించుకోవటను అంత తేలికకాదు. వాళ్ళు పోలీసులు, వాళ్ళసర్దరతుపాకులు వున్నాయి. జాగ్రత్త, కిటికీలూ కాల్చి చంపుతారు. అవసరంగా ఎందుకు చస్తావ్. అన్నీ మర్చిపో" అంది మొదటి అంతరాత్మ.

"వద్దరావాడా! నవమాసాలుమోసి తండ్రి లేకపోయినా అష్టకష్టాలుపడి గారాభంగా పెంచింది నిన్ను మీ అమ్మ. అటువంటి అమ్మను చేతులారాచ్చి, సంపాదించే తెలివివుండి అన్నం పెట్టలేక నిలువునా ప్రాణాలు తీస్తావా? సిగ్గులేదు. నీవు మానవుడవై పుట్టలా? ఆలోచించు తెగించి పారిపో ఈ!"...అంది.

జన్మలరాత్రి...యిరుకు తెన్నులు